వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## శుభాలు వర్షించే వరాల వసంతం రంజాన్

### - ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి గ్రామీణ, మార్చి 18, ప్రభాతవార్త: శుభాలు, సిరులు వర్షించే వరాల వసంతం రంజాన్ అని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలో 3వ రోజు పాత మున్సిపల్ కార్యాలయం వద్ద 6, 7 వార్డులలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని ముస్లిం మత పెద్దలు, సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ పుణ్యకార్యమని ముస్లిం మైనార్టీల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ ఇఫ్తార్ విందులో పలువురు ముస్లిం నాయకులు, సోదరులు పాల్గొన్నారు.

## ప్రజాగళం సభతో టిడిపిలో జోష్

### ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా

మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :

రెండు రోజుల క్రితం చిలకలూరిపేటలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన వ్యవస్థాపకులు పవన్‌కళ్యాణ్, ప్రధాని నరేంద్రమోడీలు సంయుక్తంగా నిర్వహించిన ప్రజాగళం సభతో టిడిపిలో జోష్ నెలకొందని ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే జనసేన, బిజెపిలతో టిడిపి పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు.



2లో

## టెన్త్ పరీక్షల వ్రాసివచ్చాక విధ్యార్థిని మృతి

రాజుపాళెం, మార్చి 18, ప్రభాతవార్త:



. మృతి చెందిన విధ్యార్థిని యస్.లిఖిత ఫైల్ ఫోటో

మండల పరిధిలోని కొ ర్రపాడు గ్రామానికి చెందిన శ్రీపతి లిఖిత (15) అనే పదవ తరగతి విధ్యార్థిని సోమవారం మొదటి పరీక్ష బాగా వ్రాసి తన తండ్రి సుధాకర్ మరియు ఉపాధ్యాయులతో సంతోషంగా గడిపాకా తాను చదుకొంటున్న శివప్రియ హైస్కూల్‌లోనే మధ్యాహ్నం భోజనంచేసి రెండవరోజు పరీక్షకు చదువుకొనుటకు తరగతి గదికి స్నేహితులతో కలిసి వెళ్ళుతూ కళ్ళు తిరిగి క్రిందపడిపోయినది వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్ళినా ఫలితంలేకచనిపోయినది. దీంతోతోటి విధ్యార్థులు ,ఉపాధ్యాయులు,బంధుమిత్రులుదిగ్ర్భాంతికి గురైనారు. వివరాలలోకి వెళ్ళితే శ్రీపతి సుధాకర్, అనురాధలకు ముగ్గురు కుమార్తెలు వారిలో రెండవ అమ్మాయి ఈ లిఖిత, పెద్ద అమ్మాయి మంచి చదువు చదివి ఇటీవలనే ఉద్యోగంలో చేరినది మృతిచెందిన విధ్యార్థిని లిఖిత కూడా అక్కకంటే మంచి మార్కులతో పాసై మంచి చదువు చదువుతానని తల్లి తండ్రలతో చెప్పెదట అలాంటి అమ్మాయి ఇలా అనుకోకుండా మరణించటంతో వారి రోధన వర్ణనాతీతంగా ఉన్నది. గ్రామంలో విషాదచాయలు అలమకున్నాయి.

### పేరుకే స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ...

## సౌకర్యాలు అన్నీ ఆర్డినరే

**- ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు - దోమల ఉత్పత్తి కేంద్రాలుగా తయారవుతున్న స్థలాలు**

**- ప్రజారోగ్యాన్ని హరిస్తున్న అధికారుల నిర్లక్ష్యం**



రాయచోటి, మార్చి 18, ప్రభాత వార్త :

రాయచోటి పట్టణం దినదినాభివృద్ధి చెందుతుంది. పట్టణ సరిహద్దు ప్రాంతాలు క్రమంగా విస్తరిస్తుంది. కానీ పట్టణంలో ఉన్న ఖాళీ స్థలాలు వ్యక్తపదార్థాలకు నిలయంగా మారుతున్నాయి. దీంతో అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి. ఇందులో మురుగు కాలువలు, పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం ఉండడంతో విష సర్పాలు సంచరిస్తున్నాయి. పట్టణంలో ఖాళీ స్థలాల దుస్థితి పట్టించుకున్న దాఖలాలు లేవు. మున్సిపల్ కారిర్మకులు చెత్త వాహనాల ద్వారా ఇంటిలోని చెత్తా చెదారం బుట్టలను మాత్రం తీసుకెళ్తున్నారు. ఖాళీ స్థలాల్లో మాత్రం కంపోస్ట్ యార్డులా మారి పక్కనే నివసిస్తున్న వారిని తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. దోమలు పెరిగి తద్వారా ప్రజలు పలు రకాల వ్యాధులకు గురవుతున్నారు. అధికారులు మొక్కుబడిగా చర్యలు చేపడుతుండడంతో ఖాళీ స్థలాల పక్కన నివసించే వారు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటటి అధికారులు ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు అందించాల్సి ఉంది. కానీ అధికారులు ఆ దిశగా దృష్టి సారించడం లేదు. దీంతో యజమానులు కూడా ఎన్నేళ్లు స్థలాలు ఖాళీగా ఉన్నా మనల్ని అడిగేది ఎవరు అన్నట్లు ఏళ్ల తరబడి స్థలాలను ఖాళీగానే వదిలేస్తున్నారు. వాటిలో చుట్టు పక్కల ఇళ్లలో నివసించే వారు చెత్తా చెదారం ఖాళీ ప్రాంతంలోనే వేస్తున్నారు. ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చి వారి నుంచి క్యాపిటల్ విలువ మీద పన్ను విధిస్తే మున్సిపాలిటి ఆదాయం పెరుగుతుంది. ఆ దిశలో అధికారఉలు ఆలోచించాల్సిన అవసరం ఉంది. వార్డుల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పరిశీలించి ఖాళీ స్థలాలను గుర్తించి ఆయా యజమానులను పిలిపించి అభివృద్ధి చేసుకోవాలని ఆదేశించాలి, అయితే అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. నూతన పురపాలక చట్టం ప్రకారం ఖాళీ ప్లాట్లు స్థానికులకు ఇబ్బందిగా మారితే చర్యలు తీసుకోవాలి. అధికారులు సత్వరమే వాటిని గుర్తించి సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేయాలి. గడువులోగా స్పందించకుంటే అధికారులే ఆ ప్లాట్లలోని అపరిశుభ్రతను తొలగించి చదును చేయాలి. అందుకు ఎంత ఖర్చు అవుతుందో యజమాని వద్ద నుంచి వసూలు చేయాలి. కానీ అధికారులు కేవలం సర్వేలకే పరిమితం అవుతున్నారు. మురుగు కాలువలు చాలా ప్రాంతాల్లో లేకపోవడంతో మురుగునీరు అంతా ఇళ్ల మధ్య నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమల బెడద పెరిగి జ్వరాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. మున్సిపల్ పరిధిలో ఫాగింగ్ యంత్రాలు ద్వారా సాయంత్రం వేళ ఫాగింగ్ చేయాలి, అయితే రాయచోటి మున్సిపాలిటీలో ఎక్కడా ఫాగింగ్ చేయడం లేదు.

### రంగులు మార్చే ఊసరవెల్లి లా

## చంద్రబాబు తీరు : ఎమ్మెల్యేరాచమల్లు

### బిజెపి జనసేన టిడిపి కూడమి సభ విఫలం



ప్రొద్దుటూరు, మార్చి 18, ప్రభాతవార్త:

రాష్ట్రంలోబిజెపిజనసేన టిడిపి కూటమి ఆదివారం నిర్వహించిన బహిరంగాసభఅత్యంత పేలవం గా జరిగిందని, అనుకున్నంత జన సేకరణలో విఫలం చెందిం దని ఎమ్మెల్యేరాచమల్లు శివప్ర సాద్ రెడ్డి విమర్శించారు. సోమ వారం స్థానిక పోరెడ్డి నరసింహా రెడ్డి నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆదివారం జరిగిన బిజెపి జనసేన టిడిపి కూటమి నిర్వహించిన ప్రజాబలంబహిరంగ సభ విమర్శలను గుప్పించారు. దేశ ప్రధాని మోడి బహిరంగ సభలో పార్లమెంట్ ఎన్నికలపై మాత్రమే మాట్లాడాలనిటిడిపిజనసేనపై ప్రేమతో కాదన్నారు. ఈ బహిరంగ సభలో చంద్రబాబె చేసిన వ్యాఖ్యల పైఆయన ఘాటుగా స్పందించారు. గతంలో చంద్ర బాబు చేసిన ప్రసంగాలకు ఇప్పటి ప్రసంగాలకు రంగులు మార్చే ఊసరవెల్లిలా చంద్రబాబు తీరు ఉందని విమర్శించారు. నాడు తీవ్రమైన ఉగ్రవాది గా ప్రధాని మోడినిఅభివర్ణించిన చంద్రబాబు నేడు ప్రజాస్వామ్య వాదిగా మాట్లాడటం ఆందుకు నిదర్శనం అన్నారు. నాడు భ్యాను ప్రేమతో చూసుకోలేని మోది దేశాన్ని ఎలా పరిపాలిస్తాడని, కుటుంబ వ్యవస్థ తెలియని మోడి నేడు సంక్షేమసారధి అంటున్నారని నరేంద్రమోడి ఒక శక్తి కాదు దేశానికి దిక్సూచి అని కితాపుఇవ్వడంలో చంద్రబాబు ఊసరవెల్లి తనం బట్టబయలైం దన్నారు. చంద్రబాబు అబద్ధాల కర్మాగారం అని దేశంలో అబద్ధాలు చెప్పడంలోచంద్రబాబుకు మించిన వారు లేరని విమర్శించారు. నైతిక విలువలు లేని రాజకీయ నాయకుడు ఎవరైనా ఉన్నారంటే చంద్రబాబును చూపిస్తారని ఎద్దేవా చేశారు. మా జెండాలు వేరైన అజెండా ఒక్కటేనన్న కూటమినాయకుల మాటలను ఆయన తీవ్రంగా ఖండించారు. కూటమి జెండాలు వేరు వారి అజెండాలు కూడ వేరని ఆయన విమర్శించారు. దేశంలో బిజెపిని గెలిపించుకోవడమే మోడి అజెండా అయితే రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలవడమే చంద్రబాబు అజెండా అని వైయస్ జగన్‌మోహన్ రెడ్డిని ఓడించడమే పవన్ కళ్యాన్ అజెండా అని తెలిపారు. వారి వారి అవసరాలకు అనుగుణంగా కూటమిగా ఏర్పడ్డారే తప్ప రాష్ట్రం అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికికాదన్నారు. ఎన్నికల అనంతరం ఎవరి దారి ఎవరి తీరు వారిదే అన్నారు. చంద్రబాబు దిగజారుడు రాజకీయాలను రాష్ట్ర ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తుకు పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికిరైతులు, విధ్యార్థులు బంగారు భవిష్యత్తు కోసం పనిచేసే ముఖ్యమంత్రి ఒక్కడే జగన్ అని కొనిఆడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి నీతి నిజాయితీ పారదర్శకంగా అన్ని వర్గాలకు మేలు చేయడమే జగన్ ప్రధాన లక్ష్యం అనితెలిపారు. రాష్ట్ర ప్రజలు మరి ముఖ్యంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం పార్టీ చంద్రబాబు తీరును గమనించి మీ ఓటుతో వారికి బుద్ధి చెప్పాలని ఆయన సూచించారు.

## విలువైన ప్రభుత్వ భూమి కబ్జా!

### రాత్రి వేళలో కట్టడాలు అడ్డుకట్టపడేనా...




సిద్దవటం, మార్చి 18, ప్రభాతవార్త:

సిద్దవటం మండల బొగ్గాడివారిపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దపల్లి రెవెన్యూ పొలము సర్వే నెంబర్ 870/3 నందు కొంతమంది ప్రభుత్వ భూమిలో అక్రమంగా రాత్రి వేళలో కట్టడాలు కడుతున్నారని స్థానికంగా చర్చనీయంగా మారింది నేషనల్ హైవే ప్రాంతం అనుకొని ఉన్న విలువైన ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది బడా బాబులు హస్తంతో భుకబ్జాలు జరుగుతున్నాయని ఆ ప్రాంత ప్రజలు తెలియజేశారు నిజమైన పేదవారికి సుంటు స్థలం కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతుందని నిరుపేద కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నవాళ్ళే స్థలాలు దోచుకుంటూ బినామీ పేర్లతో చలామణి అవుతున్నారుఇదంతా యు సంబంధిత అధికారులకు తెలసిన తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు

ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకున్న వారిపై ఎటువంటి చట్టపరంగా చర్యలు తీసుకోకపోవడంతో భూ కబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది విలువైన ప్రభుత్వ స్థలం ఎక్కడ కనబడితే అక్కడ భూ కబ్జాలకు తెర లేపుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భూ కబ్జాలకు అడ్డుకట్ట వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

## రాజంపేటలో మళ్లీ దొంగలు పడ్డాలు

### వరుస దొంగతనాలతో ప్రజల్లో ఆందోళన

రాజంపేటఅర్బన్ మార్చి 18, ప్రభాతవార్త

గత పదిరోజుల్లో నాలుగు చోట్ల వరుస దొంగతనాలు చోటు చేసుకోవడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ సంఘటనల నుంచి ఇంకా తేరుకోకముందే మళ్లీ తాజాగా ఉస్మాన్ నగర్‌లో ఆలియా అనే మహిళ ఇంట్లో చోరీ జరిగింది. ఆ సమయానికి ఇంట్లో ఎవరూ లేరు. దుండగలు తాళాలు పగులకొట్టి బీరువా తలుపులు తెలిరి 20గ్రా. బంగారు, 12వేల నగదు దోచుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేశారు.



## ఖాజీపేటలో కాపీల పర్వం

### ఖాజీపేట మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రంలో జోరుగా కాపీలు

ఖాజీపేట, మార్చి 18, ప్రభాతవార్త:

ఖాజీపేట మండల కేంద్రమైన పరీక్షా కేంద్రాలలో జోరుగా కాపీలు జరిగాయి. మండల పరిధిలో పదవర తరగతి పరీక్షలకు సంబంధించి మొత్తం మూడు పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. ఒకటిఏపీ మోడల్ హైస్కూల్ కాగా, మరొకటి జడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ స్కూల్ నందు పదవ తరగతీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షా కేంద్రానికి వెల్లే ఇన్విజిలేటర్లు సైతం ప్రైవేట్ పాఠశాల వారికిసహకరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రైవేటు పాఠశాల వారు బయట వ్యక్తులను కొంతమందికి ఏర్పాటుచేసుకొని వారికి కొంత మొత్తాన్ని ముట్టజెప్పి కాపీలు అందజేసేదానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ప్రైవేట్ స్కూల్ వారు ర్యాంకుల కోసం పలు రకాల అక్రమాలకు పాల్పడుతున్నారని గవర్నమెంట్ స్కూల్లో చదువుకొన్న ప్రతిభావంతమైన విధ్యార్థులకు అన్యాయం జరుగుతుందని విధ్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన విద్యాశాఖ, పోలీస్ శాఖ ఈ విశయంపైన ప్రత్యేక దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని విధ్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.




## కోడూరులో కోడ్ ఉల్లంఘన

### పట్టించుకోని అధికారులు-విచ్చలవిడిగా దర్శినమిస్తున్న పోస్టర్లు

**ఫోటో:టిడిపి మరియు వైసిపి కార్యలయాలు**

**(2)పట్టణంలోని గోడకు అతికించి ఉన్న ఫ్లెక్సీలు**

రైల్వేకోడూరు అర్బన్, మార్చి 18, ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ కూసి రెండు రోజులు పూర్తయింది. అయితే సంబంధిత అధికారులు ఎన్నికల కోడ్ అమలు చేస్తున్నారు. అయితే అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం పట్టణంలో ఎన్నికల కోడ్ ప్రకటించినప్పటికీ ఎక్కడపడితే అక్కడ గతంలో ఎలా దర్శనిమిస్తున్నాయో, అదేవిధంగా రాజకీయ నాయకులు ఫోటోలు, అన్ని పార్టీలకు చెందిన కార్యాలయాల వద్దనే కాకుండా, ప్రభుత్వ కార్యాలయాల వద్ద, బస్టాండ్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న గోడలకు అంటించిన అన్ని పార్టీల నాయకుల ఫోటోలు ఈ ప్రాంతపు ప్రజలకు అందంగానే దర్శనమిస్తున్నాయి. దీన్ని బట్టి చూస్తే రైల్వేకోడూరుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఎన్నికల కోడ్ వర్తించదా లేదా అధికారులు ఉల్లంఘిస్తున్నారా అన్నది ప్రజల్లో పలు చర్చలకు అనుమానాలకు దారితీస్తుంది. ప్రధాన పార్టీలైన టిడిపి, వైసిపి, బిజెపి పార్టీల కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన కటౌట్లు, ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లు యధావిధంగానే దర్శనమిస్తున్నాయి. ప్రభుత అధికారులు వీటిని తక్షణం తొలగించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ను అమలు చేయాలని, గత ఆదివారం జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఇచ్చిన ఆదేశాల మేరకు రాజంపేట కార్యాలయం సభా భవనంలో ఆర్డిఓ మోహన్ రావు, డిఎస్పి చైతన్య లు డివిజన్లోని అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల కోడును నిభందనల ప్రకారం అమలు చేయాలని, లేకపోతే ఆయా ప్రాంతాల్లోని సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని కూడా హచ్చరికలు జారీ చేస్తూ ఆదేశాల ఇచ్చారు. అయితే కోడూరు పట్టణంలో ఈ ఆదేశాలను అధికారులు బేఖాతరు చేసినట్లు తెలుస్తుంది. ఎన్నికల కోడ్ను అధికారులు ఉల్లంఘించడంతోనే వాల్ పోస్టర్లు గాని, కటౌట్లు గాని తొలగించడంలో వీరు ఏమాత్రం చర్యలు తీసుకోలేదని ఈ వాల్ పోస్టర్లను బట్టి తెలుస్తుంది.



## పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్





పీలేరు, మార్చి 18 ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జిల్లా ఎస్పీ కష్ణారావుతో కలిసి పీలేరు మండల పరిధిలోని ఎస్‌జీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మార్కెట్ యార్డునందు ఏర్పాటుచేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1609 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు తాగునీరు, నీటి వసతి, మరుగుదొడ్లు, ఫర్నీచర్, విద్యుత్ సౌకర్యం లైటింగ్ పరికరాలు ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ర్యాంపు తప్పనిసరిగా ఉండాలన్నారు. తహశీల్దారు , ఈఆర్‌ఓలు, జిల్లా అధికారులు పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించి కనీస వసతులు లేని

స్కూల్స్, కళాశాల వివరాలు గుర్తించి అక్కడ అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. ప్రతిపోలింగ్ కేంద్రానికి ఆపోలింగ్ కేంద్రం నెంబరు పెయింటింగ్ చేయించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ అంశాలలో అక్కడ అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## జయచంద్రారెడ్డికి ఐటి ఉద్యోగులు మద్దతు



మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :
తంబళ్ళపల్లె టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డికి బెంగుళూరు ఐటి ఉద్యోగులు సంపూర్ణ మద్దతు ప్రకటించారని సోమవారం ఆయనను కలిసి ఎన్నికల్లో గెలుపుకు సహకరిస్తామని తెలిపారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన సాఫ్ట్‌వేరు ఇంజనీర్లు బెంగుళూరులో ఉద్యోగం చేస్తూ ఉన్నారు. వారందరూ తంబళ్ళపల్లెకు విచ్చేసి ఆయనకు మద్దతు తెలపడం జరిగింది. ఆరు మండలాల్లోనూ ప్రచారం నిర్వహించి టిడిపి గెలుపుకు కృషి చేస్తామన్నారు. జనసేన, బిజెపి, టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నజయచంద్రారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ సమావేశంలో ఐటి ఉద్యోగులు మాదవరెడ్డి, కొటాల ఆనందరెడ్డి, దాదం వెంకటరమణారెడ్డి, రామిగాని శ్రీనివాసులు రెడ్డి, రెడ్డిశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవుట్‌సోర్సింగ్ విధానంలో వేతనం చెల్లించాలి

### ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు

మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :
కాంట్రాక్టు వ్యవస్థ రద్దుచేసి ఆర్టీసి ద్వారానే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగసుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం ఏఐటియుసి కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్‌ఉద్యోగులతోసమావేశం నిర్వహిం చారు ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఈపిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. కాంట్రాక్టుద్వారావేతనాలుచెల్లించడంవల్ల ఉద్యోగులు నష్టపోతున్నారన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్‌లో చేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. వీకిలీఆఫ్‌లు అందరికి వర్తించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివ, గంగాంజనేయులు, గణపతి, మునిప్రసాద్, గౌరీశంకర్, సయ్యద్‌బాషా, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆప్కాస్ వర్కర్స్‌కి న్యాయం జరగాలి

### యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :
మున్సిపాలిటిలో పనిచేస్తున్న ఆప్కాస్ వర్కర్స్‌కు న్యాయం జరగాలని వారికి ఈఎస్ఐ, ఈపిఎఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, సురేష్‌లు తెలిపారు. సోమవారం ఏఐటియుసి కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపాలిటిలో సుమారుగా 300మంది వర్కర్స్ పనిచేస్తుండగా అందులో 160మంది ఆప్కాస్ కార్మికులు ఉన్నారన్నారు. ఆప్కాస్ వర్కర్లు 30ఏళ్ళుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఈఎస్ఐ, ఈపిఎఫ్‌ల సమస్య రోజు రోజుకు పెరుగుతుండడం చాలా బాధాకరమన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కార్మికులు సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు వృద్వీరాజ్, భాగ్యమ్మ, నరసింహులు, సాంబశివనాయక్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వలసపల్లె సర్పంచ్ ఆకస్మిక మృతి



మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :
వలసపల్లె సర్పంచ్ జి.సరస్వతమ్మ ఆకస్మికంగా సోమవారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె భౌతికాయాన్ని ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, కురవంక సర్పంచ్‌లు పసుపులేటి చలపతి, మహేష్ సందర్శించి నివాళులర్పించారు. పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఆమె కుమారుడు నాగరాజరెడ్డిని ఓదార్చారు. మంగళవారం వలసపల్లె వ్యవసాయ క్షేత్రంలో ఆమెకు అంత్యక్రియలు జరగనున్నాయి.

## పదవ తరగతి మొదటిరోజు ప్రశాంతం



రామసముద్రం, మార్చి 18 ప్రభాతవార్త :
పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని జడ్పిహైస్కూల్, ఏపి మోడల్‌స్కూల్ కస్తూరిబాగాంధీ పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మూడు కేంద్రాలలో 559 విద్యార్థులకు గానూ 521మంది విద్యార్థులు హాజరుకాగా 38మంది గైర్హాజరు అయ్యారని ఎంఈఓ హేమలత, ఎంఈఓ-2 ఆంజినేయులు హెచ్ఎం చిట్టిబాబు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల్లో ప్రత్యేక అధికారి, ఎస్ఐ చంద్రశేఖర్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు చేపట్టారు.

## కలికిరిలో

## ఎన్నికల కోడ్ ఎఫెక్ట్

### - ముగ్గురు సచివాలయ

### ఉద్యోగులకు సోకాజ్ నోటీసులు

కలికిరి, మార్చి 18, ప్రభాతవార్త:
కలికిరి మండలంలో ఎన్నికల కోడ్ ఎఫెక్ట్‌తో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు సచివాలయ ఉద్యోగులకు ఎంపీడీవో సోకాజ్ నోటీసులు ఇచ్చిన సంఘటన కలికిరి మండలంలో చోటు చేసుకుంది. మండలంలోనిగుట్టపాలెం పంచాయతీలో ఎంపీడీవో రామకృష్ణ సోమవారం పర్యటించారు. ఇందులో భాగంగా సచివాలయాన్ని ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో పంచాయతీ కార్యదర్శి గోపీ, వీఆర్వో కదిరప్ప, ఏఎన్ఎం రమాదేవిలు సచివాలయానికి హాజరుకాకపోవడం సమయపాలన పాటించకపోవడంపై ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీలో వివిధ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించడంలో సచివాలయ సిబ్బంది ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించడం లేదని ఎంపీడీవో గుర్తించారు. దీంతో వారి ముగ్గురికి సోకాజ్ నోటీసులు ఇచ్చి 24 గంటల్లోపు వివరణఇవ్వాలనిఎంపీడీవోనోటీసుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని ప్రతి సచివాలయంలో ఒక రోజు చొప్పున పర్యటించడం జరుగుతుందని సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కచ్చితంగా సమయపాలన పాటించాలని అలాగే ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు.

## గట్టు వేంకటేశ్వరస్వామి

## తిరునాళ్ళు

రామసముద్రం, మార్చి 18 ప్రభాతవార్త :
మండలంలోని చెంబకూరు వెలసిన శ్రీగట్టు వేంకటేశ్వరస్వామితిరుణాలనేడేప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం గట్టులోని వేంకటేశ్వరస్వామికిఅంకురార్పణచేయడం జరుగుతు ందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, కార్య నిర్వాహకులు మాట్లాడుతూ స్వామివారి సేవలో భక్తులు పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## గుండెపోటుతో

## వైసిపి నాయకుడు మృతి

రామసముద్రం, మార్చి 18 ప్రభాతవార్త :
మండలంలోని దిగువపేటలో వైసిపి యువ నాయకుడు కట్టెల మండీ సమీ గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. ఆయన మరణవార్త తెలుసుకొన్న నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్, మంనడల నాయకులు ఎంపిపికుసుమకుమారి, సింగిల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, మండల కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ సిహెచ్ ప్రకాష్; వైసిపి సీనియర్ నాయకులు భాస్కర్‌గౌడు, ముతవల్లి సిరాజ్‌బాషా, మహబూబ్‌బాషా, బాబా కొండూరు శ్రీనాథ్‌రెడ్డి, ఉయద్‌శంకర్‌రెడ్డి, దొడ్డిపల్లె ఆనంద్, ఎంపిటిసి మస్తాన్, ఉపసర్పంచ్ టపాల మస్తాన్, వాటర్ సమీ, మతపెద్దలు, కుటుంబ సభ్యులు, ఆయన భౌతికాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.

## పదో తరగతి పరీక్షలకు 580

## మంది విద్యార్థులు హాజరు

కలికిరి, మార్చి 18, ప్రభాతవార్త: మండలంలో సోమవారం జరిగిన పదో తరగతి పరీక్షలకు 580 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఎంఈవో కరీముల్లా తెలిపారు. మండలంలో పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాసేందుకు గాను 3 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కలికిరి జడ్పీ హైస్కూల్లో 260 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా వారిలో 256 మంది హాజరై నలుగురు గైర్హాజరయ్యారన్నారు. అలాగే కలికిరి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 208 మంది హాజరు కావాల్సి ఉండగా వారిలో 195 మంది హాజరై 13 మంది గైర్హాజరయ్యారన్నారు. మహల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 148 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 129 మంది విద్యార్థులు హాజరై 19 మంది విద్యార్థులు గైర్హాజరు కావడం జరిగిందన్నారు. మొత్తం 616 మంది విద్యార్థులకు గాను 580 మంది విద్యార్థులు హాజరై 30 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు కరీముల్లా తెలిపారు.

## మిట్స్ అసిస్టెంట్ ప్రొపెసర్

## పార్వతికి డాక్టరేట్



మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :
మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొపెసర్ పార్వతికి డాక్టరేట్ పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటి నుంచి డాక్టరేట్‌ను అందుకొన్నట్లు తెలిపారు. ఏకంపరేటీవ్ స్టూడై ఆఫ్‌ది సెలెక్టెడ్ షార్ట్ పిక్షన్ ఆఫ్ ఆర్‌కె.నారాయణఅండ్ విలియం పాల్కనర్ అను అంశంపై చేసిన పరిశోదనకు డాక్టరేట్‌ను అందినట్లు ఆయన అన్నారు. కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, ప్రిన్సిపాల్, డాక్టర్ సి.యువరాజ్ విభాగాధిపతి డాక్టర్ సమీనా తదితరులు అభినందినలు తెలిపారు.

## ప్రజాగళం సభతో టిడిపిలో జోష్

### ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా



మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త : ప్రజావ్యతిరేక విధానాలకు, ఆరాచకాలకు పాల్పడుతున్న వైకాపా ప్రభుత్వాన్ని సాగనం పాలన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపిని ఆదరించి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును గెలిపించుకుంటే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అనంతరం తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబును ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రూరల్ మండలం కురవకంలోని ఎంపిటిసి హరిత ప్రసాద్‌ను ఆయన కలిసి టిడిపికి మద్దతు ఇవ్వాలని కోరారు. బిజెపి కార్యాలయంకు వెళ్లి నాయకులతో సమీక్షించారు. సిటిఎంలో నూతనంగా నిర్మించిన మసీదులో ప్రార్థనలు చేసి ముస్లిం మతపెద్దలను కలిశారు. విలేకర్ల సమావేశంలో జనసేన నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, టౌన్‌బ్యాంకు మాజీ ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, నాయకులు, ఎస్.ఎ.మస్తాన్, గుర్రప్పనాయుడు, జేసిబి మధు, ఎస్‌సిసెల్ సుధాకర్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు



మదనపల్లెక్రైం, మార్చి 18 ప్రభాతవార్త :
పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు తెలుగు పరీక్షలు ప్రశాంతంగా జరిగిందని మదనపల్లె డివైఈఓ పురుషోత్తం తెలిపారు. మదనపల్లె విద్యాశాఖ డివిజన్ పరిధిలో 52కేంద్రాల్లో 10075మంది విద్యార్థులకు 9607 మంది హాజరయ్యారు. ఇందులో 468మంది గైర్హాజరయ్యారు. మొదటిరోజు ప్రారంభం కావడంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలసి పరీక్షా కేంద్రానికి హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలక్ట్రికల్ పరికరాలు అనుమతించలేదు. సెల్‌పోన్లు ఎవరికి అనుమతించలేదు. విద్యార్థుల కోసం తాగునీరు, ఇతర సౌకార్యాలుకల్పించారు. **ఓపెన్‌స్కూల్ పదోతరగతి పరీక్షలు ప్రారంభం** :-ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాలను డివైఈఓ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలను డివైఈఓ శ్రీరాం పురుషోత్తం పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. స్థానిక జడ్పి ఉన్నత పాఠశాల, నెహ్రూ మున్సిపల్ పాఠశాల, ఆరోగ్యమాత, హోప్ ఉన్నత పాఠశాల, మథర్‌మీరా, జ్ఞానోదయ, శ్రీచైతన్య పరీక్షా కేంద్రాలను డివైఈఓ తనిఖీ చేశారు.

## ఆదిష్టానం నిర్ణయమే శిరోదార్యం

### అభ్యర్థి ఎవరైనా బారీ మెజారిటితో గెలిపిస్తాం

మేడా విజయశేఖర్‌రెడ్డి వర్గీయులు



ఒంటిమిట్టమార్చి18ప్రభాతవార్త: తమకు పార్టీ ఆదిష్టానం నిర్ణయమే శిరోదార్యమని , పార్టీ ఎవరికి టికెట్ కేటాయించినా వారి ని బారీ మెజారిటీతో గెలిపిస్తామని మండల టిడిపి నాయకులుమేడా విజయశేఖర్‌రెడ్డి వర్గీయులు తెలిపారు. సోమవారం వారు స్థానిక హరితా హోటలులో విలేకరులతోమా ట్లాడుతూ రాజ ంపేట ఆసెంబ్లీ టికెట్ పార్టీ ఎవరికి కేటాయించిన వారి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. త్వరగా అభ్యర్థిని ప్రకటించాలిన్నరు.పార్టీ అభ్యర్థి ప్రకటన ఆలస్య ంకావడంతో పార్టీ కార్యకర్తలు ఆయెమయంలో వున్నరాన్నరు. వైకాపా వారు టిడిపికి అభ్యర్థిలేరని ప్రచారం చేస్తున్నరని కావున త్వరగా అభ్యర్థిని ప్రకటించాలన్నారు. మండలంలో పార్టీ కి మంచి బలం వుందన్నరు. కార్యకర్తలు నాయకులు ప్రచారానికి సిద్దంగా వున్నరన్నారు. ఈసారి రాజ ంపేట లో టిడిపి అభ్యర్థి గెలుపు తద్యంమాన్నారు. ఈ కార్యక్రమ ంలో టిడిపి నాయకులుచింతగింజల సుబ్రమణ్యం .డాక్టర్‌శివకుమార్, దిలీప్, మెదుగలు నరసింహాలు, దత్తాత్రేయ, బాలకృష్ణయ్య, చేవూబాలాం

## టిడిపి నేత రాజారెడ్డిని హతమార్చింది కన్నకూతురే

### పియునితో కలసి గడ్డపారతో హత్య

### హత్యకేసులో నిందితులను అరెస్టు చేసిన ట్రైనీ డిఎస్‌పి



మొలకలచెరువు, మార్చి 18 ప్రభాతవార్త :
జిల్లాలో సంచలనం రేకెత్తించిన టిడిపినేత బురకాయలకోట గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు రాజారెడ్డిని హత్య చేయించింది కన్నకూతురేని పోలీసులు తేల్చారు. ఈ హత్యకేసులో నిందితులను సోమవారం సాయంత్రం అరెస్టు చేశారు. ట్రైనీ డిఎస్‌పి ప్రశాంత్, సిఐ మధు, ఎస్ఐ తిప్పేస్వామి కథనం మేరకు వివరాలిలావున్నాయి. తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని ములకలచెరువు మండలం బురకాయలకోట పంచాయితీ తుమ్మనగుట్ట రైల్వేస్టేషన్ సమీపంలోని కోళ్ళపారంలో నిద్రిస్తున్న టిడిపి సీనియర్ నేత, టిడిపి మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజారెడ్డిని వారంరోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ కేసును మదనపల్లె డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి ఆదేశ్యాలతో దర్యాప్తు ముమ్మరంగా చేపట్టి నిందితులను ఎట్టకేలకు గుర్తించారు. ఈ కేసులో అక్రమ సంబంధానికి తండ్రి అడ్డుగా ఉన్నాడని, ఆస్థిలో వాటా ఇవ్వలేదన్న కోపంతో కన్నకూతురు బ్రాహ్మణి తన ప్రియుడి అరుణ్‌కుమార్‌తో కలసి అర్ధరాత్రి నిద్రపోతున్న తండ్రిని గడ్డపారంతో తలపై మోది దారుణంగా హత్య చేయించినట్లు పట్టుబడిన నిందితులు నేరం అంగీకరించడం జరిగిందన్నారు. హత్య చేసిన గడ్డపారను రైల్వేస్టేషన్ వద్ద బైకుపార్కుచేసిన ముళ్ళపొదల్లో దాచిపెటిన దాన్ని స్వాధీనం చేసుకొని బ్రాహ్మణి వద్ద సెల్‌పోను సీజ్ చేసినట్లు తెలిపారు. నటిడిపి నేత రాజారెడ్డిని హత్య చేసింది. కన్నకూతురు బ్రాహ్మిణి, పక్క గ్రామానికి చెందిన ఆమె ప్రియుడు అరుణ్‌కుమార్‌లుగా నిర్ధారించి అరెస్టు చేయడంతనో ఉత్కంఠతకు తెరపడిందన్నారు.

## తంబళ్లపల్లె ఏఎస్సై రెడ్డప్ప నాయక్ గుండెపోటుతో మృతి



తంబళ్లపల్లె, మార్చి 18, ప్రభాతవార్త: తంబళ్లపల్లె పీఎస్ ఏఎస్సైగా పని చేస్తున్న రెడ్డప్ప నాయక్ ఆదివారం రాత్రి విధి నిర్వహణలో భాగంగా గుండె పోటుతో మృతి చెందాడు. ఆదివారం రెడ్డప్ప నాయక్ పెద్దతిప్ప సముద్రం మండలం చంద్రయ్య వారిపల్లి చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తుండగా రాత్రి 12 గంటల సమయంలో గుండె పోటు రావడంతో కుప్పకూలిపోయాడు. వెంటనే సహచర సిబ్బంది హుటాహుటిన బి.కొత్త ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఆయన చూపిన చొరవ మరువలేనిదని పోలీసు అధికారులు, సిబ్బంది ప్రశంసించారు. ఆయన ఎక్కువగా తన విధులు తంబళ్లపల్లెలో నిర్వహించడంతో ఆయన మృతితో తంబళ్లపల్లె సోకసంద్రంలో మునిగింది.

## తంబళ్లపల్లెలో పది పరీక్షలకు

## 261 మంది హాజరు

తంబళ్లపల్లె, మార్చి 18, ప్రభాతవార్త
: తంబళ్లపల్లె మండల కేంద్రంలో సోమవారం 2 కేంద్రాలలో జరిగిన పదిది పరీక్షలకు 273 మంది విద్యార్థులకు గాను 261 మంది విద్యార్థులు హాజరై 12 మంది గైర్హాజరైనట్లు ఎంఈవో త్యాగరాజు విలేకరులకు తెలిపారు.

## పదో తరగతి పరీక్షలకు

## 823 మంది గైర్హాజరు

కడప ఎడ్యుకేషన్, మార్చి 18, ప్రభాతవార్త:
పదో తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో 153 కేంద్రాల్లో రెగ్యులర్ మరియు ప్రైవేటు విద్యార్థులు 28,439 మంది పరీక్షలకు హాజరయ్యారు. 823 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రశాంత వాతావరణంలో మొదటి రోజు పరీక్షలు నిర్వహించారు.

## జగన్ పాలనలో ముస్లింలకు పెద్దపీట..

కడప కార్పొరేషన్, మార్చి 18, ప్రభాతవార్త: ఏపీ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలకు మేలు చేస్తున్నారని వైసీపీ గలల్ఫ్, కువైట్ కన్వీనర్లు ఇలియాస్ బీహెచ్, ముమ్మడి బాలిరెడ్డిలు తెలిపారు. దివంగతసీఎంవైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముస్లింలకు మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించి వారి పిల్లల భవిష్యత్తుకు పూలబాట వేశారన్నారు. ఫర్వాణీయ ప్రాంతంలో ముస్లిం మైనార్టీ సభ్యులు షేక్ గఫార్, షా హుసేన్, రహమతుల్లా, అబుతురాబ్, అప్సర్ అలీ, మహబూబ్‌ల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, స్టాక్‌అధినేత హబీబ్ చెప్పలి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ గఫార్, షేక్ రహమతుల్లా, సయ్యద్ సదారుద్దీన్ ఖాద్రి, గల్ఫ్ కో కన్వీనర్ గోవిందునాగరాజు, గల్ఫ్‌సలహాదారులుఎంవీ నరసా రెడ్డి, నాయని మహేష్‌రెడ్డి, గల్ఫ్ కోర్ కమిటీ సభ్యులులక్ష్మీప్రసాద్, గోవిందురాజు, అన్నాజీ, వెంకట కృష్ణ, ఎక్సిక్యూటీవ్ సభ్యులు కువైట్ కమిటీ సభ్యులు సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

### - సీనియర్ డాక్టర్ బయారెడ్డి



రాయచోటి, మార్చి 18, ప్రభాత వార్త :
రాయచోటి పట్టణం చెక్‌పోస్టు సమీపంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారి ఆధ్వర్యంలో వాసవీ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ వారి దాతృత్వంతో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని సీనియర్ డాక్టర్ బయారెడ్డి అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభం అయినందున లయన్స్ క్లబ్ వారు చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం, ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు లయన్ నాగార్జున ఆచారి, కోశాధికారి హరీష్ చంద్ర, క్లబ్ సభ్యులు చాన్‌బాషా, వెంకట్రామి రెడ్డి, శివారెడ్డి, వెంకటచలపతి, భాను, అనీల్ శెట్టి, నందిని ట్రావెల్స్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యానర్లు తొలగించడంలో అధికారుల అలసత్వం



పెద్దమండ్యం మార్చి 18 ప్రభాతవార్త
ఎన్నికలకోడ్‌వచ్చి మూడురోజులు కావస్తున్నా పార్టీబ్యానర్లు తొలగించడంలో అధికారులు అలసత్వం స్పష్టంగా కనపడుతుంది. పెద్దమండ్యం వీధుల్లో రోడ్లలోఉన్న వివిదపార్టీల బ్యానర్లు తొలగించారు. అయితేబస్టాండకూడలి వాటర్‌ప్లాంటుకు ఉన్నవైసీప బ్యానర్లు అలాగేఉన్నాయి. వాటినితొలగివచడంలో అధికారులువిశ్మరించారాలేకచూసిచూడనట్లు వదిలేశారాఅన్నది ప్రశ్నార్థకంగామారింది. ఇదిఅధికారుల నిర్లక్ష్యమా, ఈసీఆదేశాలను పాటించ పోవడమోతెలియాల్సి వుంది. పార్టీలకుసండబందించినబ్యానర్లు, ఫ్లెక్సీలు, జెండాలు తొలగించాలని సచివాలయసిబ బ్బందికి, మహిళాపోలీసులకు, పంచాయితీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కుమండలఅభివృద్ధి అదికారులు సూచనలు చేసినా అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అధికారపార్టీ బ్యానర్లు కావడంతో ప్రజల్లో విమర్శలు వ స్తున్నాయి.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి సిపిఐ

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 18, ప్రభాతవార్త:
లక్కిరెడ్డిపల్లె మండలం యర్రగుడి గ్రామ పరధిలోని చెంచలపల్లి మూడిండ్లపల్లి కాలనీ వాసు లు త్రాగునీటి కష్టాలను పరిష్కరించాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం చెంచలపల్లి నీటి సమస్య ఎదుర్కొంటున్న మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్బంగా సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం ఎన్నికల ముందు వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా అన్ని గ్రామాలకు త్రాగునీరు సాగునీరు అందిస్తామని చెప్పి 5 సంవత్సరాలు పూర్తవుతున్న ఏ ఒక్క గ్రామానికి వెలుగులు ప్రాజెక్టు ద్వారా సాగునీరు కాదు కదా త్రాగునీరు కూడా ఇవ్వలేదన్నారు పార్టీ నాయకుల జేబులు నింపుకునేందుకు కాలేటు వాగు ద్వారా అన్ని చెరువులకు అన్ని గ్రామాలకు త్రాగునీరు అందిస్తామని తూతూ మంత్రంగా పైపులైన్లు ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టిన నాయకులపై చర్యలు తీసుకొని నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వెలుగులు ప్రాజెక్టు ద్వారా త్రాగునీరు అందించి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రస్తుతానికి ప్రభుత్వ నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని మట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మహిళలు ప్రజలు పాల్గొన్నారు

## కేజీవీబీవీలో 6వ తరగతి నుండి

## ఇంటర్ మీడియట్ ప్రవేశ్ కొరకు దరఖస్తులు ఆహ్వానం

లక్కిరెడ్డిపల్లె, మార్చి 18, ప్రభాతవార్త:
లక్కిరెడ్డిపల్లె లోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో 2024-25 ఆరో తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కే.ఈవీబీ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారాలు స్థానిక కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు అలాగే 7,8,9 మిగిలిన సీట్లకు కూడా దరఖాస్తులను స్థానిక పాఠశాలలో అప్పగించాలన్నారు.

## ప్రశాంతంగా 10 పరీక్షలు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 18, ప్రభాతవార్త:
లక్కిరెడ్డిపల్లె లోని నాలుగు పరీక్ష కేంద్రాలలో సోమవారం తెలుగు పేపరు ప్రశాంతంగా జరిగింది జడ్పీ బాలుర పాఠశాలలో 115 జెడ్పి బాలుర పాఠశాలలో 126 ఏపీ మోడాల్ స్కూల్లో ఏ 150 బి 150 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు మొత్తం 509 రెగ్యులర్ విద్యార్థులకు గాను ఇద్దరు(2) ఆబ్సెంట్ అయ్యారని చీఫ్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ తెలిపారు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి ఫుల్ బందోబస్తు నిర్వహించినట్టు ఎస్సై ఇష్టవర్ధన్ తెలిపారు మాస్ కాపీయింగ్ జరగకుండా గట్టి ఏర్పాటు చేసినట్టు ఎంఈఓ 1 చక్రా నాయక్ 2 వెంకటసుబ్బయ్యలు తెలియజేశారు.

## ఎన్నికల కోడ్ నేపథ్యంలో

## అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న ఎన్నికల సిబ్బంది



కడప వైద్యవిభాగం, మార్చి 18, ప్రభాతవార్త:
ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రోడ్డు పక్కన చిన్న చిన్న సర్కిళ్లలో ఉన్న జెండాలను పూర్తిగా తొలగించడం తగదని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ అభిప్రాయపడ్డారు. సోమవారం కాగితాలపెంటలోని ఆర్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం 16వ డివిజన్ ఇందిరా నగర్ సర్కిల్‌లో ఉన్న ఆర్‌సీపీ, ఇతర జెండాలను పూర్తిగా తొలగించడాన్ని ఆయన తప్పు పట్టారు. ఆర్సీపీ స్తంభానికి వేలాడుతున్న జెండాను తొలగించండి లేదా స్థూపంపై ఉన్న పార్టీ గుర్తుకు మరొక ముసుగును వేయండి అంతే కానీ స్థూపం స్థూపమే తొలగించడం ఇదెక్కడి న్యాయమని ఆయన ప్రశ్నించారు. మా స్తూపాన్ని పూర్తిగా అడుగు బాగం వరకు తొలగించిన విధంగానే నగరంలో ఉన్న అన్ని విగ్రహాలను రాజకీయ నాయకుల స్తూపాలను అడుగు బాగం వరకు తొలగించగలరా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆర్‌సీపీ నాయకులు మునిరెడ్డి, ఖాసీం పాల్గొన్నారు.

## ప్రజా గళం ఘన విజయం

### - కూటమిదే అధికారం- పొలిట్ బ్యూరో సభ్యులు

### శ్రీనివాసరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి మాధవిరెడ్డి



కడప వైద్యవిభాగం, మార్చి 18, ప్రభాతవార్త: జగన్‌రెడ్డి అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఏపీ నిర్ణయించుకుందని ప్రజా గళం ఘన విజయం ఇందుకు నిదర్శనమని టీడీపీ కడప పార్లమెంటు అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవిరెడ్డిలు అన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజా గళం సభకు లక్షల్లో జనం వచ్చి తమ మద్దతు తెలిపారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. రాష్ట్రంలోని వైకాపా మంత్రులు అవినీతిలో పోటీ పడుతున్నారన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో తెదేపా, జనసేన, భాజపా కూటమి అధికారంలోకి రాబోతోందన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని

## అధికారులు పాటించాలి- ఎంపీడీవో రామకృష్ణ

కలికిరి, మార్చి 18, ప్రభాతవార్త: కలికిరి మండలంలోని అన్ని శాఖల అధికారులు కచ్చితంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని అలా పాటించకుండా ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవని ఎంపీడీవో రామకృష్ణ అధికారులను హెచ్చరించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇప్పటికే మండలంలోని 14 పంచాయతీల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీల్లో పర్యటించి వివిధ పార్టీలకు సంబంధించిన వ్యక్తుల బ్యానర్లు తొలగించడం జరిగిందన్నారు. అదే విధంగా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పంచాయతీల్లో పర్యటించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ప్రతి రోజు పంచాయతీలలోని సచివాలయాలను తనిఖీ చేస్తున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. 14 పంచాయతీల్లోనూ ఎక్కడా పార్టీలకు చెందిన బ్యానర్లను లేకుండా చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. అదే విధంగా సచివాలయ సిబ్బందికి సమయపాలన పాటించి సమస్యలపై ప్రజల నుంచి వచ్చే అర్జీలు స్వీకరించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఎక్కడా మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు, పంచాయతీ అధికారులకు, స్థానిక సర్పంచులకు సూచించినట్లు ఎంపీడీవో తెలిపారు.



# ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా



కమలాపురం, మార్చి 18, ప్రభాతవార్త:
కమలాపురం తహసీల్దారు కార్యాలయంలో సోమవారం ఎన్నికల్లో పాల్గొనే అధికారులు వారి విధుల గురించి మరియు అన్ని శాఖల పనితీరు గురించి స్థానిక రిటర్నింగ్ అధికారి జేసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టరు విజయరామరాజు, ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పల సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేసీ గణేష్‌కుమార్, స్థానిక రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



కమలాపురం, మార్చి 18, ప్రభాతవార్త:
కమలాపురం పట్టణంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం అమ్మవారిశాల ఎదురుగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో పాదాచారుల దాహాన్ని తీర్చేందుకు చల్లని కూల్ వాటర్‌ను చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి వెంకటరమణ, రెడ్డి సురేష్, మల్లికార్జున, బీజేపీ నాయకులు రంగా, నరసింహా, బచ్చు ప్రభాకర్, శంకరయ్య, అంబటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలను నిరాశ పరిచిన మోదీ ప్రసంగం



వేంపల్లె, మార్చి 18, ప్రభాతవార్త :
పల్నాడు ప్రాంతంలోని చిలకలూరిపేట ప్రజాగళం సభలో ఆదివారం ప్రధానమంత్రి మోదీ చేసిన ప్రసంగం రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురి చేసిందని మాజీ రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రజాగళం సభలో ప్రధాని మోదీ రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేకహోదా గురించి ప్రసంగించలేదన్నారు. రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ మాటేలేదన్నారు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీలు ప్లాంటు నిర్మాణం ఊసేలేదన్నారు. రాజధాని అమరావతి గురించి మాట్లాడకపోవడం దురదృష్టకరం అన్నారు. విశాఖ ఉక్కు, విశాఖ మెట్రోరైలు, తదితర వాటిపైన మాటమాత్రమైన ప్రస్తావించకపోవడం దారుణం అన్నారు. ప్రజాగళం సభలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు ప్రవర్తించిన తీరు అత్యంత సిగ్గుచేటని తులసిరెడ్డి నిప్పులు చెరిగారు. మోదీ అంటే సంక్షేమం, అభివృద్ధి, ఆత్మగౌరవం అని చంద్రబాబు మాట్లాడడం అత్యంత గర్హనీయం అన్నారు. మోదీ తన ప్రసంగంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురించి పల్లెత్తు మాట కూడా అనకపోవడం చూస్తే బీజేపీతో వైఎస్ఆర్‌సీపీది పరోక్ష పొత్తు, టీడీపీ, జనసేనలది ప్రత్యక్ష పొత్తు అని అర్థం అవుతోందన్నారు. ఏపీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే వ్యవసాయ రుణాల మాఫీ, పేద కుటుంబాలకు ఇందిరమ్మ అభయం, మహిళలకు మహాలక్ష్మి పథకం, తదితర అమలు జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ధ్రువకుమార్‌రెడ్డి, రామకృష్ణ, సుబ్రమ్మణ్యం, నరసింహారెడ్డి, అమర్, ఉత్తన్న, శివ, సుబ్బరాయుడు, రవి, వినయ్, తదితరులుపాల్గొన్నారు.

## రాయచోటి యువజన విభాగం
## జనరల్ సెక్రటరీగా బేపారి జబీబుల్లాఖాన్

రాయచోటి గ్రామీణ, మార్చి 17, ప్రభాతవార్త: యువజన విభాగం జనరల్ సెక్రటరీగా నాకు అవకాశం కల్పించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డికి, ఎంపీ మిథున్‌రెడ్డిలతో పాటు అన్నమయ్య జిల్లా వైసీపీ విభాగం మైనార్టీ అధ్యక్షులు బేపారి అహ్మద్‌ఖాన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలని రాయచోటి యువజన విభాగం జనరల్ సెక్రటరీగా నియమితులైన బేపారి జబీబుల్లాఖాన్ అన్నారు.



రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు అఖండ మెజార్టీతో గెలుపొందుతారని అందుకు శక్తివంచన లేకుండా తమ వంతు కృషి చేస్తామన్నారు.

# అనాథ శరణాలయం కు
# చాంద్ బి ట్రస్ట్ విరాళం

కడప:18 కడప పట్టణం సాయిపేట సందలి మహమ్మద్ రసూలుల్లా అనాథ శరణాలయము చాంద్ బి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ లయన్ పి. ఖాసిం ఖాన్ భవన సము దాయ నిర్మాణ నిమిత్తమం %=ం. 50.000/- శి%అక్షరాల యాభై వేల రూపాయలు) విరాళం అందజేశారు. రంజాన్ పవిత్ర మాసమున అనాథ శరవాలయము నాకు 50,000/- విరాళ ఇవ్వడం వల్ల అనాథ శరణాలయ సంస్థ నిర్వాహకులు సయ్యద్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ లయన్ పి. ఖాసిం ఖాన్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పవిత్ర రంజాన్ మాసము నందు లయన్ పి. ఖాసిం ఖాన్ మరియు వారి కుటుంబ సబ్యులకు రంజాన్ మాసపు పుణ్యము లభించాలని అల్లాను ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో లయన్ పి. ఖాసిం ఖాన్ వారి సోదరుడు పి. షరీఫ్ ఖాన్ మరియు అనాథ శరణాలయం సభ్యులు పాల్లాన్నారు.



# చిన్న అగ్రహారం సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్థుల ఆందోళన
## : అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన గ్రామస్థులు

బద్వేలు అర్బన్ , మార్చి 18 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధి 1వ వార్డు చిన్న అగ్రహారం గ్రామ ప్రజలు సోమవారం తమ గ్రామానికి మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని గ్రామ ప్రజలు పలువురు ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు దద్దం వెంకటేశ్వర్లు (డి.వి.), వాయిలేటి శ్రీనివాసులు, తుడిమెళ్ల శ్రీనివాసులు, శివారెడ్డి , కొమ్ముపెద్దన్న,లదికం సురేష్ బాబు, అల్లం పవన్‌కుమార్, దద్దం రమణమ్మ, అల్లం కాంతమ్మ, తో పాటు పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ చిన్న అగ్రహారానికి వెళ్లే రహదారి కొంత మేరఆక్రమణకుగురైందని కాంట్రాక్టర్ సీసీ రోడ్డు పనులు అర్థాంతరంగా నిలిపేశార న్నారు. సీసీ రోడ్డు మంజూరు కావడంతో రోడ్డుకు ఒకవైపు పూర్తిస్థాయిలో నివాసం ఇంటి ముందు తాపలను తొలగిస్తూ కొంత మేరకు ఆక్రమణకు గురైనా పూర్తిస్థాయిలో స్వచ్ఛందంగా తొలగించి పలువురు సహకరించారన్నారు. అయితే రోడ్డుకు మరోవైపు ఉన్నటువంటి భూ యజమాని వారి పొలంలో బౌండరీ రాయి దాటి కొంతమేరకు ఆక్రమణకు గురైందని అధికారులు తక్షణమే స్పంది ంచి అక్కడ సర్వేయర్ ద్వారా కొలతలు వేయించి ప్రజా అవసరాల కోసం సీసీ రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాల ని సోమవారం తహశీల్దారు, ఆర్డీవో



కార్యాలయంలో వినతిపత్రం ద్వారా తమ సమస్యను విన్నవించుకున్నారు. ఇప్పటికి సీసీ రోడ్డు నిర్మాణం పనులపై గతంలో తహశీల్దారు , ఆర్డీవో కార్యాలయం , మున్సిపల్ కమిషనర్, అధికారులకు తెలియజేసినప్పటికీ ఇంత వరకు ఆక్రమణకు గురైన భూ యజ మానిపై ఎలాంటి చర్యలు తీసుకోకపో వడంపై పలువురు మండిపడ్డారు. ఇప్పటికైనా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు 1వ వార్డులో చిన్న అగ్రహారానికి వెళ్లే 5 మీటర్ల సీసీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తిచేసిన సహకరించాలన్నారు. ముఖ్యంగా ఇండ్ల ముందర భాగానా తాపలతో సహా తొలగించడంతో ఇంటిలోనుంచి చిన్నారులు, వృద్దులుబయటకురావాలన్నా,లోపలికి వెళ్లాల న్నా ఇబ్బందులు పడుతున్నారు. ఇంకెన్నాళ్లీ కష్టాలని పలువురు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన అధికారులు సర్వేయర్ ద్వారా రోడ్డుకు ఇరువైపులా కొలతలు వేసి ఆక్రమణకు గురైన వారిపై చర్యలు తీసుకుని సీసీ రోడ్డు పనులు చేపట్టేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో అక్కడినుంచి అగ్రహారం ప్రజలు తిరిగివెళ్లారు.

## అచ్చకాల
## ఈశ్వరమ్మ మృతి బాధాకరం
:నివాళులర్పించిన పలువురు నాయకులు



బద్వేలు అర్బన్ , మార్చి 18 ప్రభాతవార్త : బద్వేలు మండల పరిధిలోని బోయనపల్లె గ్రామంలో ఉండే అచ్చకాల ఈశ్వరమ్మ (64) అనారోగ్యంతో మృతి చెందారు. వివరాలలో కెళితే అచ్చకాల రాజశేఖర్ (బోరు రాజ) తల్లి అచ్చకాల ఈశ్వరమ్మ గత కొంతకాలంగా పలు ఆసుపత్రులలో వైద్య చికిత్సలు పొందారు. అయితే ఇటీవల ఆరోగ్య సమస్య రావడంతో కడప పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య చికిత్సలు నిర్వహించుకుంటూ ఆదివారం వారి స్వగ్రామమైన బోయేనపల్లె లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మంచి తనానికి మారుపేరుగా ఉంటూ కలిసిమెలిసి తిరుగుతూ , అందరిలో మంచి స్థానాన్ని సంపాదించుకున్న ఈశ్వరమ్మ మృతి గ్రామస్థులను కలవరపాటుకు గురిచేసింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, మాల్యాద్రితో పాటు పలువురు నాయకులు , బంధుమిత్రులు ఈశ్వరమ్మ మృతదహానికి నివాళులర్పించారు. అనంతరం వారికుటుంబ సభ్యులను పలువురు పరామర్శించారు.

## వైకాపా మైనార్టీ విభాగం
## జిల్లా సంయుక్త కార్యదర్శిగా గౌస్‌బాష

రాజంపేటఅర్బన్ మార్చి 18, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా జాయింట్ సెక్రటరీగా రాజంపేట మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు గౌస్‌బాషను నియమిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వైసిపి పట్టణ నేతలు గౌస్‌బాషను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిముల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. జానీబాషా పురం యువత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తనపై ఉంచి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కృతజ్ఞతలు చేస్తానని చెప్పారు. కార క్రమంలో వైకాపా నేతలు ఇనాయతుల్లా, ముజఫర్ అహమ్మద్, మౌలానా, షేక్ ఖదీర్, మోసీంఖాన్ పాల్గొన్నారు.

## వైకాపా హయాంలో రాష్ట్రంలో కేంద్ర ప్రాజెక్టులు నాశనం
## ఆగ్రహం వ్యక్తం చేసిన టిడిపి నేతలు

రాజంపేటఅర్బన్ మార్చి 18, ప్రభాతవార్త



రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో కేంద్ర అమలు చేస్తున్న ప్రాజెక్టులు సర్వనాశనం అయ్యాయని టిడిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పార్లమెంట్ నియోజక వర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొవ్వూరు సుబ్రమణ్యంనాయుడు, మండల గ్రామీణ అధ్యక్షులు సుబ్బ నర్సయ్య నాయుడు మాట్లాడుతూ జాతీయ ప్రాజెక్టు పోలవరాన్ని టిడిపి ఆధ్వర్యంలో 75శాతం పూర్తి చేస్తే వైసిపి ప్రభుత్వం పూర్తి చేయకపోగా నాశనం చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న అన్ని ప్రాజెక్టులను సరిగా పట్టించుకోక ప్రగతికి అడ్డు తగిలారని ఆరోపించారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగళం సభ విజయవంతమైందని చెప్పారు. దీంతో వైకాపాలో అలజడి రేగిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు జగన్‌కకు గుణపాఠం చెప్పడం తథ్యమని తెలిపారు. సమావేశంలో టిడిపి నేతలు సతీష్‌కుమార్‌రాజు, పోలి శివకుమార్, పరశురాం, సూర్యనారాయణరాజు, హరిక్రిష్ణ, సోహైల్ పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి




బద్వేలు అర్బన్ , మార్చి 18 ప్రభాతవార్త : ప్రజా స్వామ్యంలో ఓటుహక్కు అనేది వజ్రాయుధం లాంటిదని, దానిని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్.బి.వి.ఆర్ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ -3 స్పెషల్ క్యాంపులో భాగంగా మడకలవారిపల్లెలో మొదటిరోజు ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి పౌరుడికి కుల, మత, లింగ, వర్ణ, వర్గ ప్రాంతీయ బేధం లేకుండా ఓటుహక్కును వినియోగంచుకుని సమర్థవంత నాయకుడి ఎన్నుకోవడంపై దేశభవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. ముందుతరాలకు ఆదర్శంగా నిలిచేలా యువత ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ రాష్ట్రమైనా, దేశమైనా, అభివృద్ధి సాధించాలంటే శక్తివంతమైన నాయకున్ని ఎన్నుకోవానల ఆనరు. ఈ కార్యక్రమంలోఎన్.ఎస్ఎస్ పీవో మహేష్, చరిత్ర అధ్యాపకులు రామచంద్రయ్యతదితరులు పాల్గొన్నారు.

## మేము సిద్దం- మా బూత్ సిద్ధం



బద్వేలు అర్బన్ , మార్చి 18 ప్రభాతవార్త : బద్వేలు మున్సిపాలిటీకి సంబంధించి 25 బూత్‌లకు కలిపి వైసీపీ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశం, బూత్ కోర్ కమిటి సభ్యుల యొక్క పాత్ర వారి బాధ్యత గురించి వివరించారు. ఈ సమావేశంలో డీసీ .గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ,యువ నాయకులు ఆదిత్యారెడ్డితో పాటు పలువురు మాట్లాడుతూ జరగబయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు.గతంలో కన్నా ఈసారి అత్యధిక మెజార్టీ సాధించేలా చేసి ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలన్నారు. అనంతరం వారి బాధ్యతల గురించివివరించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కుడా చైర్మన్ గురుమోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, అధ్యక్షులు సుందర రామిరెడ్డి, స్టేట్ డైరక్టర్లు అలాబకాష్, కేశవరెడ్డి, చెవుల వెంకటేశ్వర్లు, శంకర్‌రెడ్డి, మౌలాలి, చెన్నయ్య, కరిముల్లా, షఫి, శ్రీనివాస్ నాయుడు , బి.వి.సుబ్బారెడ్డి, రామో మ్రహన్, శ్రీకాంత్‌రెడ్డి, బాబ్జి పలువురు బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం భూమిని ఇవ్వాలి
## : సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్




బద్వేలు అర్బన్ , మార్చి 18 ప్రభాతవార్త : అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి ప్రభుత్వ భూమి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేకర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సోమవారం స్థానిక సుందరయ్య భవనం నందు కామ్రేడ్ వెంకటేష్, రమణయ్య ల అధ్యక్షతన వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం సీపీఎం కార్యాలయంలో రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ భూమిలేని పేదలకు ప్రభుత్వ భూమిని పంచడమే నిజమైన దేశభక్తి అన్నారు. భూమిలేని నిరుపేదలు గ్రామాలలో కట్టుబానిసలుగా నూటికి 25 శాతం మంది జీవిస్తున్నారన్నారు. పేదలపై పెద్దలు వాక్చాతుర్యంతో అబ్బదాలు ప్రచారం చేస్తూ అబాండాలు వేస్తున్నారన్నారు. పేదలకు ఉచితంగా ప్రభుత్వ భూములు పంచే వరకు ఉద్యమాలు ఆగవని, సర్వేచేసి వారికి పట్టాలు, పక్కాగృహాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, ఈర్డీవోకు విజ్ఞప్తి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఆవాజ్ కమిటి నయకులు చాంద్‌బాషతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
### - ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే పోలీసుల కవాతు
### - ప్రశాంత ఎన్నికలే లక్ష్యం - జిల్లా కలెక్టర్, ఎస్పీ




రాయచోటి, మార్చి 18, ప్రభాత వార్త :
ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి రాయచోటి పట్టణంలో పోలీసుల కవాతు నిర్వహించినట్లు అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావు అన్నారు. వీరి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఆడిషనల్ ఎస్పీ విబి రాజ్ కమల్ ప్రత్యేక సాయుధళంతో (ఎస్ఎస్‌బి) రాయచోటి డిఎస్పీ సయ్యద్ మహబూబాషా, రూరల్ సిఐ కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీసులతో కవాతును పట్టణంలోని శివాలయం సర్కిల్ వద్ద నుండి మదనపల్లె రోడ్డు కొత్తపేట, జగదాంబ సెంటరర్, బస్టాండు, పాత రాయచోటి మార్కెట్, గాంధీ బజార్, ఠాణా, రవిహాల్, రాజుల కాలనీ, కొత్తపల్లె, మాసాపేటలలో నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు ఎటువంటి అల్లర్లు జరగకుండా, శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకు గాను ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుటకు నిర్భయంగా, భయ పక్షపాతాలు లేకుండా ఉండేందుకు పోలీసు వారు ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటారని, ప్రజలు ఎటువంటి అపోహాలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేశారు. నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలీసు యంత్రాంగం సహకారం ఉంటుందని ఆయన తెలిపారు.

## ఫ్యూచర్ మైండ్ స్కూలుకు జాతీయస్థాయి అవార్డు




రాజంపేటఅర్బన్ మార్చి 18, ప్రభాతవార్త రాజంపేట పట్టణంలోని ఫ్యూయకర్ మైండ్ స్కూలుకు ఎన్ఐఎస్ఏ ఆధ్వర్యంలో జరుగుతోన్న ప్రాజెక్టు బోలో ఇంగ్లీష్ కోర్సు ద్వారా ఉత్తమ బోధనను విద్యార్థులకు అందించేందుకు జాతీయస్థాయికి ఎంపికైంది. ఇంగ్లీష్ సబ్జెక్టులో పట్టు సాధించేందుకు దేశవ్యాప్తంగా ప్రయివేట్ స్కూల్‌కు ఆన్‌లైన్ ద్వారా తర్ఫీదునిస్తారు. ఈ విధంగా ప్రయివేటు స్కూలు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతన్న ఈ కార్యక్రమానికి సంబంధించి జూమ్ క్లాసెస్ ద్వారా ఉపాధ్యాయులకు తర్ఫీదు ఇవ్వనున్నారు. వారు విద్యార్థులకు వివరించి ప్రతిభ చూపిన వారికి మిసా ప్రతిభా అవార్డులను అందజేస్తుంది రాజంపేట పట్టణానికి సంబంధించిన ఫ్యూచ్ మైండ్ స్కూలో రాష్ట్రంలో ద్వితీయస్థానం పొందడం ద్వారా జాతీయస్థాయికి ఎంపికైనట్లు కర స్పాండెంట్ నందకిశోర్‌గౌడ్ తెలిపారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో మిసా చైర్మన్ అమిత్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు తమ విద్యార్థులకు ఇంగ్లీష్‌లో ఉత్తమ బోధన అందించేందుకు గర్వంగా ఉందని నందకిశోర్‌గౌడ్ తెలిపారు. ఈ విషయంలో సహకరించిన అపుస్మా నేత, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసి విష్ణుప్రసాద్, రమణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈవీఎం గోడౌన్‌కు పటిష్టమైన నిఘా ఉండాలి
## - ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

రాయచోటి, మార్చి 18, ప్రభాత వార్త :
ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ వద్ద 24న7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి పట్టణంలోని మార్కెట్ యార్డులో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను ఎస్పీ కృష్ణారావులు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మొత్తం 4893 బియులు, 4220 సియులు, 4847 వివి ఫ్యాట్‌లు వచ్చాయని, వీటన్నిటిని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తనిఖీ చేయడం జరుగుతోందన్నారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈవీఎం యంత్రాలు, బియులు, సియులు, వివి ఫ్యాట్‌లను అక్కడ భద్రతా చర్యలు చాలా పకడ్బందీగా ఉండాలని, గోడౌన్ లోపల బయట సిసి కెమెరాల నిఘా నిరంతరాయంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్‌కు సంబంధించిన రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్‌ఓ సత్యనారాయణ, ఆర్డిఓ రంగస్వామి, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I VENKAT RATNAM DRASIS/0 D. PAPAIAH D/No: 14-269-1 Sainathapuram, Mydukur (Town & Mandal) y.s.r., Kadapa. A.P., Have changed my name from : Venkata Ratnam Darsi (old name) To Darsi Venkata Rathnam (New Name)